# అమ్మా!..నువ్వు మా ఇలవేల్పువు!

ఇంతంతగా పెరిగే నన్నూ, నా బరువునూ
తొమ్మిదినెలలు ఎలా భరించావు అమ్మా?
నువ్వు ఓరిమిలో ధరిత్రివే కావచ్చు
అనుక్షణం అన్ని కష్టాలు ఎలా పడ్డవమ్మా?
పిండరూపాన వున్న నేను ఎక్కడ రాలిపోతానో అని
ఎన్నెన్ని జాగ్రత్తలు తీసుకున్నావు?
కూర్చునేప్పుడు..నుంచునేప్పుడు..పడుకునేప్పుడు
అపసోపాలు పడుతూ బాధని మునిపంట భరించావేకాని
ఎప్పుడూ చిరాకుపడలేదు!
నెలలు నిండకుండా పుడతానేమోనని
అంగ వైకల్యం..బుద్ధి మాంద్యంతో పుడతానేమోనని
మొక్కులెన్ని మొక్కుకున్నవు?
మామూలు కాన్పయినా..పెద్దాపరేషనయినా
అది నీకు ఖచ్చితంగా పునర్జన్మే!
ప్రాణాన్ని పణంగా పెట్టి నువ్వు వధ్యశిలనెక్కుతున్నట్టే!
కష్టాలన్నీ నువ్వు పడినా
అదేంటో చిత్రంగా పుట్టగానే మేమేడుస్తాము
మమ్మల్ని చూసి బాధలు మరచి
తన్మయత్వాన్నందుతావు!
ఇల్లాలు ఇంటికి దీపమే కాదు..ఇలవేల్పు కూడా!

**- ప్రతాప వెంకట సుబ్బారాయుడు**

**"ఈ కవిత నా సొంతం..అనుసరణ కాని..అనుకరణ కాని కాదు..ప్రసారం కాలేదు"**

**చిరునామా:**
**ప్లాట్ నం:B-40, రోడ్ నం:4**
**జె జె నగర్**
**సైనిక్ పురిపోస్ట్**
**సికింద్రాబాద్: 500 094**
**సెల్: 9393981918**